# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 13-12-2016**

అసెంబ్లీ సమావేశాలు అర్థవంతంగా జరగాలని, రాజకీయ రచ్చకు వేదికగా మారకుండా ప్రజలకు సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆకాంక్షించారు. సభ్యులు లేవనెత్తే ఎలాంటి అంశంపైనైనా సమాధానం చెప్పడానికి, వివరణ ఇవ్వడానికి ప్రభుత్వ పక్షం సిద్ధంగా ఉండాలని సిఎం ఆదేశించారు. ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలని సిఎం నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల సన్నద్ధతపై సోమవారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి టి. హరీష్ రావు, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ అధికారులు ఎస్. నర్సింగ్ రావు, రామకృష్ణా రావు, నవీన్ మిట్టల్, గణపతి రెడ్డి, స్మితా సభర్వాల్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అసెంబ్లీలో సభ్యులు ఏ అంశాన్నయినా ప్రస్తావించే అవకాశం వుందని, ప్రభుత్వం అన్ని విషయాలపై సన్నద్ధమై ఉండాలని, సంపూర్ణ సమాచారం ముందుగానే సిద్ధం చేసుకుని వుండాలని సిఎం చెప్పారు. మంత్రులంతా తమ శాఖ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలతో నివేదిక సిద్ధంగా వుంచాలని, సభ్యులు కూడా ప్రతి అంశంపై అవగాహన కలిగి వుండాలని సిఎం చెప్పారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాటు వారిచ్చే విలువైన సూచనలు స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంటుందని సిఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా వున్న నేపథ్యంలో రాజకీయాల కోసం ఎవరైనా సభకు అంతరాయం కలిగించాలనే ఆలోచన చేయవద్దని ముందుగానే సభ్యలకు సూచించాలని సిఎం చెప్పారు. మంత్రుల నుంచి సమాధానం తెప్పించే బాధ్యతలను మంత్రి హరీష్ రావు కు అప్పగించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**